REGD. NO. A. 40 | విడి ప్రతి 0-3-0 | 4-7-58 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 30 ⁑ మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ⁑ సంచిక 27

# ఏది పార్టీ ధిక్కరణ? ఏది ధిక్కరణ కాదు? ఏది సమర్థనీయం? ఏది విమర్శనీయం?

## కౌన్సిల్ ఎన్నికలలో కాంగ్రెస్‌సభ్యుల అరాచక వైఖరి

కౌన్సిలు ఎన్నికలు ఆంధ్రరాజకీయాలలో తీవ్ర సంక్షోభాన్ని కల్గించేట్టున్నవి.

శాసనసభలో జరిగిన ఓటింగు ధోరణి వింటుంటే, ఆంధ్రలో కాంగ్రెసు ఎంత అరాజకస్థితిలో పడిపోయింది అర్థమౌతుంది.

దీనికి ఒకరే బాధ్యులని నిందించలేము. అయితే క్రమశిక్షణకు ఏమాత్రం కట్టుబడకుండా, పార్టీలోనే వుంటూ తిరుగుబాటు చేసి, సంస్థను అప్రతిష్టపాలుచేసిన వారిచర్య తీవ్రంగా నిరసించక తప్పదు.

కాని అభ్యర్థుల నిర్ణయంలో, పిమ్మట ఆ అభ్యర్థులకు ఓటర్లను కేటాయించడంలో, ఆ తర్వాత వారి గెలుపుకు పనిచేయడంలో అధికారవర్గం వారి పాక్షిక దృష్టిని సమర్థించలేము.

వివరాలు బయటకు తెలియవుకాని, ఏ అభ్యర్థికిగాని వారికి కేటాయించబడినవారే ఓటుచేశారా అంటే - అది జరగలేదని హైదరాబాదు వార్తలు తెలుపుతున్నవి. కాంగ్రెసుఅభ్యర్థికి ఓటుచేయుమని నిర్దేశింపబడినవారు స్వతంత్రులకు - కాంగ్రెసు వ్యతిరేకులకు ఓటుచేయడం ఎంత తప్పిదమో; ఒక కాంగ్రెసు అభ్యర్థికి ఓటుచేయవలసినవారు, వారికిగాకుండా వేరొక కాంగ్రెసు అభ్యర్థికి ఓటుచేయడం అంతే తప్పని మా అభిప్రాయం. అదీగాకుండా కాంగ్రెసువారునైనవారు స్వతంత్ర అభ్యర్థులకు ప్రచారంచేయడం క్రమశిక్షణా రాహిత్యమే అవుతుంది. అందులో బాధ్యతగల నాయకులు స్వతంత్ర అభ్యర్థులకు పనిచేశారంటే, సామాన్య కాంగ్రెసువాదులు పార్టీఆజ్ఞను ధిక్కరించడంలో ఆశ్చర్యమేముంది?

మొన్న శాసనసభ ఓటింగువార్తలు వింటుంటే, యీ క్రమశిక్షణారాహిత్యం రెండు వైపులా జరిగిందని; ఒకవర్గం క్రమశిక్షణను ఎక్కువగా ధిక్కరిస్తే, మరొకవర్గం తక్కువగా వుల్లంఘించడం జరిగిందని తెలుస్తు

—తరువ 12 వ పేజీలో



*** నెల్లూరు వర్ధమానసమాజం సహాయార్థం ***

6-7-58
ఆదివారం
సా. 6 గం॥

★

నెల్లూరు
పుర
మందిర
మున

★



సహాయమర్థించుచున్న వర్ధమానసమాజ భవనములు

నేపధ్యగాయకుడు-సంగీతదర్శకుడు
ఘంటసాల పాటకచ్చేరి

ప్రఖ్యాత సినిమాహాస్యనటుడు
రమణారెడ్డి ఇంద్రజాలం

రేట్లు

| | |
|---|---|
| దోనర్సు | రూ. 25 |
| రిజర్వుడు | రూ. 15 |
| మొదటితరగతి | రూ. 10 |
| రెండవతరగతి | రూ. 5 |
| బాల్కని | రూ. 3 |

★



ప్రతి ఒక్కరూ టిక్కెట్లు కొని అర్థ శతాబ్దం నుండి విజ్ఞాన ప్రచారం చేస్తున్న ఈ సంస్థను ప్రోత్సహింప ప్రార్థన

★

రేబాల లక్ష్మీనరసా రెడ్డి, అధ్యక్షులు.

పి. వి. రమణా రెడ్డి, కార్యదర్శి.

హాస్యనటుడేగాదు - మన రమణారెడ్డి - ఐంద్రజాలకుడుగూడా!

# ★ నెల్లూరు నలుమూలల్లో ★

విమర్శకుడు

## స్కూల్ ఫైనల్ ఫలితాల్లో నెల్లూరుకు పూచకోత!

[illegible]

| స్కూలు | పరీక్షకు కూర్చున్న వారు | ప్యాసైన వారు | సూటికి శాతంపాసు |
|---|---|---|---|
| కొండపి | 13 | 5 | 39 |
| కావ్లూరు | 15 | 1 | 7 |

[illegible]

## ప్రభుత్వఋణం

[illegible]

## రోటరీ క్రొత్త కార్యవర్గం

[illegible]

## శ్రీ రామరెడ్డిగారికి తిరుపతి సెనెట్ సభ్యత్వం

[illegible]

## మధ్వారావు మరణం

[illegible]

## నెల్లూరు బజారు

ధరలు క్రిందిగా పెరిగినవి.

| | | |
|---|---|---|
| పాతమొలగొలుకులు | పుట్టి 1.కి | 320-0-0 |
| క్రొత్త ,, | ,, | 305-0-0 |
| పాకర కేసినవి | ,, | 310-0-0 |

## డాక్టరు గురుస్వామి మొదలియారు అస్తమయం

[illegible]

## డాక్టరు కృష్ణారెడ్డిగారికి విందులు

[illegible]

## వాకాటి వీరరాఘవ రెడ్డిగారి సంతాపం

[illegible]

## రామకృష్ణయ్యగారికి

[illegible]



తన కుమారుని వివాహ సందర్భంలో శ్రీ ఈపూరు బలరామరెడ్డిగారు గత 11 తేది నెల్లూరు శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో పెద్ద తేనీటి విందు, ఏర్పాటు చేశారు. సినీనటి రీటా నృత్యంజేసింది. ఈ చిత్రంలో ఆ కార్యక్రమానికి హాజరైన అతిథులలో ఒకభాగాన్ని చూడవచ్చు ముందువరుసలో ఎడమనుండి కుడికి:- శ్రీ ఈపూరు బలరామరెడ్డి, శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, నూత్నదంపతులు సౌ॥ సుశీల, అనంతపద్మనాభరెడ్డి, శ్రీమతి బెజవాడ లక్ష్మీకాంతమ్మగారలు కలరు.

# విడవలూరు కేసు విచారణ

[illegible]

## ప్రాసిక్యూషన్ సాక్ష్యం

[illegible]

## డిఫెన్సు సాక్ష్యం

[illegible]

## డాక్టరు యం. వి. కృష్ణారెడ్డిగారి కృతజ్ఞత

ఆంధ్రప్రదేశ్ ఎగువసభ ఎన్నికలో నా విజయ కారకులైన రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్లకు, నా విజయానికి అన్నివిధాల సహాయపడిన మిత్రులకు, అభిమానులకు నా కృతజ్ఞతా పూర్వక వందనములు. ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా వ్రాయలేనందుకు క్షమించవలసిందిగా కోరుతున్నాను.

డాక్టరు యం. వి. కృష్ణారెడ్డి

నెల్లూరు 4-7-58

ఎం. బి., బి. యస్.

## నందలూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 60 of 1958.

[illegible]


## జమీన్‌రైతు రిక్షా వేలంద్వారా అమ్మకం ★

[illegible]

15-7-58 [illegible]

—జమీన్‌రైతు - నెల్లూరు.





L.G

COMPOUNDED ASAFOETIDA

ఎల్. జి



FORDSON MAJOR DIESEL

ఫోర్డుసన్ మేజరు ట్రాక్టర్లకు
ఫోర్డు డీజల్ లారీఇంజన్లకు
పెర్కిన్సు డీజల్ ఇంజన్లకు

విడి భాగములు

[illegible]

★

మీ ట్రాక్టర్లకు వలయు రిపేర్లు - సర్వీసు - నిర్ణీత కాలములో తృప్తికరముగా చేసి యివ్వబడును.

★

*Authorized Dealers for:*

**New Fordson Major Tractors**

*For Nellore & Guntur Districts.*

★

యం. పెంచలయ్యశెట్టి అండ్ బ్రదర్సు

సంతపేట — నెల్లూరు



నెల్లూరు కో-ఆపరేటివ్ అర్బన్‌బ్యాంకు లిమిటెడ్

★ ★ ★ ★

హెచ్చరిక

[illegible] 7-7-58 [illegible]

—కె. వరదాచార్యులు - కార్యదర్శి


## నందలూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 216 of 54. E. P. 133 of 58.

[illegible]

# భారతీదేవిగారికి మంత్రిత్వం? లోక్‌వర్గంలోనే చీలికలా?

(మొదటి పేజీ తరువాయి)

న్నని. శ్రీమతి భారతీదేవి గారితోటి సంజీవరెడ్డి వ్యతిరేకవర్గంవారికిగూడా రావలసిన ఓట్లు రాకపోవడం, మంత్రివర్గము నుండి వెడలిన బెండి కూర్మన్నతోటి స్వతంత్రుడు గెల్వడం — యివన్నీ పార్టీనిర్ణయాన్ని అతిక్రమించినవని నమ్మటకు హేతువులుగా తీసుకోవచ్చు.

అసలు రాజ్యసభ ఎన్నికలప్పటివలె కాంగ్రెస్ వ్యతిరేకత రహస్యంగా గాకుండా, యీ దఫా బహిరంగంగానే జరిగిందంటారు. సంజీవరెడ్డి వ్యతిరేకవర్గంవారు తాము పార్టీ నిర్ణయానికి విరుద్ధంగా చేస్తున్నామని బహిరంగంగానే చెప్పారట. అట్లనే మంత్రివర్గ ముఖ్యులు బెండి కూర్మన్నకు బహిరంగంగానే స్వతంత్రుల ఓట్లు అర్థించారట. పార్టీనాయకుడు, ముఖ్యమంత్రి సంజీవ రెడ్డిగారే బెండి కూర్మన్నకు పనిజేశారనే ఆరోపణ సర్వత్రా వినిపిస్తున్నది. ఒక ఓటరు తన ఓటు ఒక అభ్యర్థికి కేటాయించబడిందని; కాని తనకు ముఖ్యమైన మరొక అభ్యర్థికి అనుమానాస్పదమైన ఓట్లు నిర్ణయింపబడి, ఆ అభ్యర్థికి అన్యాయం జరుగబోతున్నదని, కావున తన ఓటు ఆ అభ్యర్థికి యివ్వక తప్పదన్నాడని వదంతి. ఇలాంటి వదంతులు వందలువేలు విశ్వసనీయమైన వర్గాలనుండే వినిపించినవి. ఓటింగు కాంగ్రెస్ వాదులకు సంబంధించినంతవరకు ఒక క్రమ పద్ధతిలో, పార్టీ సమష్టివిజయం దృష్టితో గాకుండా, కేవలం వ్యక్తిగత అభిమానాల కొద్దీ కల్లోలంగా జరిగినట్లుంది. ఇది ప్రతి కాంగ్రెస్‌వాది బాధపడవలసిన విషయం.

ఓటింగులో ధిక్కరించడమటుంచి, పార్టీ మీటింగులో ధైర్యంగా అంగీకరించడం ఇంకా విపరీతంగావున్నది. తాను కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేశానని చెప్తూ, ఎవరికి వేసిందిగూడా ఓబులరెడ్డిగారు వెల్లడిస్తే; తాను బెండి కూర్మన్నకు ప్రచారం చేసింది నిజమేనని, కాని కాంగ్రెస్ వాదుల ఓట్లు గాకుండా స్వతంత్రుల ఓట్లు యిప్పించానని శ్రీ సంజీవరెడ్డిగారు అంగీకరించారట. ఇందులో ఏది పార్టీ ధిక్కరణో; ఏది కాదో; ఏది సమర్థనీయమో, ఏది విమర్శనీయమో పాఠకులే నిర్ణయించుకోవడం బాగుంటుంది. ఈ నాయకుల బహిరంగ అంగీకారం ఏ యితర పత్రికలు గాకుండా, కమ్యూనిస్టు దినపత్రికలోనే రావడం చూస్తే కమ్యూనిస్టులకు సమాచారం చాటజేసే సభ్యులుగూడా కాంగ్రెస్‌పార్టీలో వున్నారనుకోవలసి వస్తున్నది.

ఈ కౌన్సిల్ ఎన్నికలలో మరొక శోచనీయమైన విషయం, ఖేదాన్ని కల్గించే విషయం— డబ్బు పలుకుబడి ఎక్కువగా పనిచేసిందని వినడం. దేశానికి, ప్రజలకు సేవచేస్తే చేశారు చేయకపోతే పోయారుగాని, శాసనసభ్యుల లాంటి వ్యక్తులు యింతటి నైచ్యానికి పాల్పడడం— యదార్థమైతేమాత్రం —క్షమించరాని విషయం.

ఈ కౌన్సిలు ఎన్నికలలో జరిగిన అక్రమాలను, క్రమశిక్షణా రాహిత్యాన్ని, సభ్యుల ప్రవర్తనను — అభ్యర్థుల నిర్ణయం మొదలు, ఓటింగువరకు — సమగ్రంగా, నిష్పాక్షికంగా విచారణ సాగించి, తప్పుచేసినవారిపై కఠినముగా చర్యతీసుకోవడం అవసరం. లేనియెడల పార్టీలో అరాచకం మరింత ప్రబలి, క్రమశిక్షణ శూన్యమై, సంస్థ పతనంగాగలదు. అయితే యీ విచారణ చేయవలసింది, చర్య తీసుకోవలసింది అఖిలభారత కాంగ్రెసువారు గాని; కళా వెంకట్రావు, పిడతల రంగారెడ్డి గారలుమాత్రం కాదని మనవి చేస్తున్నాము. రాష్ట్రకాంగ్రెసు నాయకులు విచారణదారులైతే, చర్యతీసుకునే వారైతేమాత్రం, అది పాక్షికంగా వుండగలదు.

## లోక్‌పార్టీని చీలదీసే కృషి?

కౌన్సిల్ ఎన్నికలు యిట్లా కల్లోలంగా జరిగిపోతే, అసలు ఆంధ్రకాంగ్రెస్ రాజకీయాలే నూతనరూపం ధరించేట్లున్నవి.

ఇదివరకటివలెనే మంత్రివర్గీయులు లోక్ పార్టీవారిని చీల్చప్రయత్నం చేస్తున్నారని గూడా వదంతులు వినిపిస్తున్నవి. భారతీదేవి గారికి, చెన్నారెడ్డిగారికి మంత్రిత్వాలిచ్చి వారిని లచ్చన్న వర్గీయులనుండి చీలదీయాలనే ఆలోచనవున్నదట. భారతీదేవిగారి మంత్రిత్వం విషయం ఢిల్లీలోనే సంప్రతింపులు జరిగినవట. ఒక ఆంధ్రమంత్రి, ఒక తెలుగు పత్రిక సంపాదకుడు యీప్రయత్నంచేశారట. భారతీదేవిగారు మంత్రిత్వం అంగీకరించదమంటే, వారి వర్గీయులందరి సమ్మతి మీద జరుగుతుందేమోగాని రంగాగారితోటి నిస్వార్థ ప్రజానాయకుడు అన్యమార్గం అనుసరిస్తాడని అనుకోము. చెన్నారెడ్డిగారుగూడా అంతే.

## లచ్చన్నను 7 సంవత్సరాలు బహిష్కరించారా?

కాంగ్రెస్ కేంద్రక్రమశిక్షణా సంఘం లచ్చన్నగారిని 7 సంవత్సరాలపాటు సంస్థనుండి తొలగిస్తూ నిర్ణయించిందని, ఆ నిర్ణయంమాత్రం బయటపెట్టలేదని, అయితే యీ విషయంమాత్రం హైదరాబాదులో 25 తేదీ – అంటే కౌన్సిలు పోలింగు ముందు రోజే – తెలిసిందని తెలుస్తున్నది.

ఈ చర్య విషయం అఖిలభారత కాంగ్రెస్ సంఘం ఎందుకు బయటపెట్టలేదో తెలియదు.

## కాంగ్రెసునుండి బయటకు పోతారా?

రాష్ట్రకాంగ్రెస్ ముఠాదృష్టి, అగ్రనాయకుల అశక్తత యీ కారణాలతో లచ్చన్న వర్గీయులు కాంగ్రెస్‌నుండి బయటకుపోయే ఆలోచనలో వున్నారని, ఓబులరెడ్డిగారు బహిరంగంగానే యీ విషయం వెల్లడించారని ఒక రాజకీయజ్ఞుడన్నాడు. ఇటీవల హైదరాబాదులో సోషలిస్టు నాయకులు, యీ నాయకులు ఒక ప్రొఫెసర్ యింటిలో సమావేశమయ్యారని, రాష్ట్ర రాజకీయాలు చర్చించారని తెలుస్తున్నది. దీని పర్యవసానంగా కాంగ్రెసు వ్యతిరేక, కమ్యూనిస్టు వ్యతిరేక ప్రజాస్వామ్య పార్టీ ఒకటి ఆంధ్రలో క్రొత్తగా అవతరిస్తుందా అనే వూహాగానాలు జరుగుతున్నాయి.

శ్రీకాకుళం జిల్లాలో లచ్చన్నకు ముఖ్యులైన రాఘవదాసు కౌన్సిల్ ఎన్నికలలో కాంగ్రెస్‌పై తిరుగుబాటుచేసి గెల్వడం; శాసనసభ పోలింగులో లచ్చన్న ప్రత్యర్థులు బహిరంగంగా వ్యతిరేకంగా చేశారనే వదంతులు—యివన్నీ బహుశా వీరు కాంగ్రెస్ నుండి వైదొలగే చిహ్నాలేమో!

అయితే రంగాగారు, చెన్నారెడ్డిగారలు మాత్రం కాంగ్రెస్‌నుండి పోవుటకు అంగీకరించకపోవచ్చునని, ఏ పరిస్థితుల్లోను వీరు మాత్రం సంస్థను వదలిపోరని ఒకరంటారు. లోక్ పార్టీ యీవిధంగా అంతరంగిక సంక్షోభంతో, భిన్నాభిప్రాయాలతో—సతమతమవుతున్నది.

కాంగ్రెస్‌లో వుండదలిస్తే– కొంతకాలం వ్యక్తిగతంగా నష్టదాయకమైనా-క్రమశిక్షణకు కట్టుబడివుండడం; అలాకానప్పుడు సంస్థనుండి వైదొలగడం యిటు కాంగ్రెస్‌కు, అటు తమకు మంచిదిగాని, సంస్థలోనేవుంటూ యీ విధంగా తిరుగుబాటుచేయడం, అనైక్యతా వాతావరణాన్ని కల్గించి, పరోక్షంగా కమ్యూనిస్టులకు బలంచేకూర్చడం లోక్ పార్టీవారికి వుచితంగాదు.

— మా రాజకీయ పరిశీలకుడు.


**జమీన్‌రైతు**

| | |
|---|---|
| సంవత్సరంచందా | రూ 10–0–0 |
| అర్ధ సంవత్సరానికి | రూ 5–0–0 |
| విడి ప్రతి | 0–3–0 |





Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press. 170, Thipparajuvari St. Nellore.